నవభూమి
హైదరాబాద్
24 అక్టోబర్,2024 గురువారం పేజీలు:10
www.epaper.navabhoomi.in

# ధాన్యం కొనుగోళ్లపై
# తుది నివేదిక రెడీ



- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం
- మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులతో కూడిన తుది నివేదికను సీఎంకు అందజేత
- 26న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ, గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంద జేయనున్న మంత్రివర్గ ఉపసంఘం 26 న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం కీలక నిర్ణయాలు తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ఉపసంఘం చపాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్,పిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మికాంత రావు, పౌర సరఫరాల శాఖా కార్యదర్శి మరియు కమిషనర్ డి.యస్ చౌహాన్ తదితరులు వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫ రాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడిం చారు. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారుసులతో కూడిన తుది నివేదికను గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 26 జరుగు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదింప జేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష సమావేశం ననిర్వహించారు. నీటిపారుదల పౌర సరఫరాల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు ఐటి,పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ లక్షన్ కుమార్, ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ అలీ షబ్బీర్, పోచారం శ్రీనివాస ఒడ్డి,శాసనమండలి సబ్యులు పిసిసి నేత మహేష్ కుమార్ గౌడ్ ,మరో శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్,శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మీ కాంతారావు, పౌర సరఫరాల కార్యదర్శి కమిషనర్ డి.యస్ చౌహాన్,డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివిధ అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులతో కూడిన తుది నివేదికపై అక్టోబర్ 26న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యం కొనుగోలు పై బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడంవంటి అంశాలపై పలు సిఫార్సు లతో కూడిన నివేదికను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం ఎండిఎంహాస్టల్స్, ఐసిడిఎస్ వంటి పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించి సన్నబియ్యంపై (10% పగిలిన బియ్యం) ఉన్న ఖర్చులను పెంచడంతో పాటు వ్యవసాయ శాఖ పాత్ర, ఎస్ డబ్ల్యూ సి ఏఎంసి గోదాముల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయడంతో పాటు ధాన్యం నిల్వఉంచే సమయంలో 'డ్రైయేజ్' నష్టంపై ఉపసంఘం అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. పలుమార్లు సమావేశం అయిన ఉపసంఘం స్టేక్‌హోల్డర్లతో అనేక సమావేశాలు నిర్వహించి, పకు సిఫారసులతో కూడిన నివేదికను రూపొందించిందన్నారు. బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ ఛార్జీలు పెంపుదల, నిజామాబాద్ జిల్లాలోని ధాన్యం నిల్వ సామర్థ్యంపై సమీక్షించారు. వివిధ జిల్లాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 60.73 లక్షల ఎకరాల భూమిలో ధాన్యం సాగు చేయబడిందని 146.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో 30 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు దాంతం మరియు 50 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు మద్దతు ధర తో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ను అందజేయనున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. సన్న రకం ధాన్యం నిల్వలకు గాను ప్రత్యేకంగా గోదాముల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడే విదంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఈ-కుబేర్ ప్లాట్‌ఫారమ్ ద్వారా జమ చేసే ఏర్పాట్లు చేశామన్నారు.ధాన్యం కొనుగోళ్ళకు ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు అదనంగా చెల్లించే బోనస్ పై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు గాను గోడపత్రికలు ముద్రించి రైతులకు చేరేవిదంగా చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 7,248 పచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. అందులో 2,539 కేంద్రాలలో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. దాన్యంకొనుగోలు కేంద్రాలలో రవాణా మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. తేమని కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే పరికరాలు, డ్రయర్లు,తాలును తొలగించే పరికరాలతో పాటుగా సన్నరకం ధాన్యాన్ని గుర్తించడానికి వీలుగా డయల్ కాలిపర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను సనకూర్చుతున్నట్లు ఆయన తెలిపారు. అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు ఆశ్రయం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలుకై సరిపడా సిబ్బంది,ఎప్పటికప్పటికి కొనుగోలు ఎంట్రీకి గాను ట్యాబ్ లతో పాటు పుస్తకాలు మరియు హమాలీ సేవలను విరివిగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు గాను ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆధ్వర్యంలో అధికారుల బృందాలు పర్యవేక్షిస్తుంటాయాన్నారు.

# ఫ్లైఓవర్ల నిర్మాణం
# వేగవంతం చేయాలి

- గ్రేటర్ కషనర్ ఇలంబర్తి ఆదేశాలు
- గచ్చిబౌలిలో పర్యటించిన ఉన్నతాధికారులు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 22:** జిహెచ్ఎంసి నూతన కమీషనర్ ఇలంబర్తి శేరిలింగంపల్లి జోన్‌లో తొలిసారిగా బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో నిర్మిస్తున్న శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ ఫేజ్-2 పనులను హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ విభాగం సీఈ దేవానంద్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిలతో కలిసి నూతన కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్ నుండి కొండాపూర్ వరకు కొనసాగుతున్న పనులను, తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలు, విస్తరించాల్సిన రహదారులను చూశారు. అనంతరం కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఫైఓవర్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిత్యం ట్రాఫిక్‌తో ఉండే కీలక రహదారిపై ఈ పనులు జరుగుతున్నందున జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కేబుళ్ల మార్పులో సంబంధిత శాఖ నుంచి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ర్యాంపు నిర్మాణం నిమిత్తం తాత్కాలిక రహదారి నిర్మాణానికి విద్యుత్ కేబుళ్ల మార్పుతో ముడిపడి ఉన్నందున అధికారులు పనులను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. పై వంతెన నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులతో పాటు సర్వీసు రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, జోన్ అధికారులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లకు బీసీ కమిషన్ సూచనలు



**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** బీసీ కమిషన్ ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించి బహిరంగ విచారణ కోసం కమిషన్ యొక్క జిల్లాల పర్యటనలకు సంబంధించి సూచనలను జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ణయానికి సంబంధించిన అభ్యర్థనలు, సూచనలు అభ్యంతరాలను వినడానికి బహిరంగ విచారణ నిర్వహణ కోసం కమిషన్ 17.న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. బహిరంగ విచారణలు 28.10.2024 నుండి 13.11.2024 వరకు పూర్వపు (10) జిల్లా ప్రధాన కేంద్రాలలో వేర్వేరు తేదీలలో నిర్వహించబడుతాయి. విచారణల గురించి విస్తృత ప్రచారం ఇవ్వాలని సజావుగా ఉద్దేశ్యం నెరవేరే విధంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బహిరంగ విచారణ వేదికల లభ్యత అనుకూలత గురించి కమిషన్ ఆరా తీసింది. ఇంకా, విచారణలను వ్యవస్థీకృత పద్ధతిలో నిర్వహించడానికి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్, సెక్రటేరియల్ డెస్క్ మొదలైన వివిధ బృందాలను ఏర్పాటు చేయాలని కమిషన్ కలెక్టర్లకు సూచించింది. ఈ సమావేశంలో బీసీ కమిషన్ తరఫున ఛైర్మన్ శ్రీ. జి. నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, శ్రీ తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మీ రంగు, సభ్య కార్యదర్శి శ్రీమతి బి. బాల మాయ దేవి, ఐ ఏ ఎస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం వద్దు : మన్నే



**హైదరాబాద్ , అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** ట్యాంక్ బండ్ రహదారి లోని అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణ పనులను తక్షణమే జిహెచ్ఎంసి కమిషనర్ నిలిపి వేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నే శ్రీధర్ రావు డిమాండ్ చేశారు బుధవారం నాడు జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్టు ఆయన వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం వలన సుందరీ కరణ దెబ్బతినే అవకాశం ఉందని ఆయన తెలిపారు అంబేద్కర్ విగ్రహం చుట్టూ సీసీ కెమెరాలు లైట్స్ పువ్వులు కు సంబంధించిన చెట్లు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని భవిష్యత్తులో అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ఎలాంటి సుందరీ కరణ చేపట్టిన దళిత సంఘాలు తెలియజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆదర్శ మౌర్య రాజేష్ అంజలి శాస్త్రి ప్రవీణ్ గోకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, నాయకులు బొమ్మ ప్రవీణ్, మహేష్, రాజు, రఘునాథ్, మధు, సుధాకర్ పాల్గొన్నారు.

## వయనాడ్‌కు చేరుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రముఖులు



**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** వయనాడ్ ఉపఎన్నికల్లో ప్రియాంక గాంధీ నామినేషన్ సందర్భంగా వయనాడ్‌కు చేరుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కతో కాంగ్రెస్ ప్రముఖులు

## ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటూ నిధుల కేటాయింపు

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో వివిధ కాలనీలలో జరుగుతున్న సి.సి రోడ్డు మరియు భూగర్భ డ్రైనేజ్ అభివృద్ధి పనులను కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు.

నిధులు మంజూరుగాయి పనులు జరుగుతున్న వివిధ కాలనీలు పర్యటించినవి:- పవనగిరి కాలనీ ఫేస్-2 సీసీ రోడ్డు 21.50 లక్షలుతో

ఎల్లారెడ్డి కాలనీ ట్రంక్ లైన్ సి.సి రోడ్డు 38.00 లక్షలుతో

లక్ష్మీ నగర్ కాలనీలో సీ.సీ రోడ్డు 16.00 లక్షలుతో

కోలన్ శివ రెడ్డి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు

ఆగమయ నగర్ కాలనీలో 18.00 లక్షలుతో.


ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంతకు ముందున్న అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం గుప్పెట్లో ఉండి ఎల్.బి నగర్ నియోజకవర్గం ప్రజలు కట్టే టాక్సీలను వేరే ప్రాంతాలకు మళ్లించి సమస్యలను పట్టించుకునే వారు కాదు.

వ్యక్తులను చూసి తాము చెప్పే విధంగానే నిధులు విడుదల చేస్తూ దురుద్దేశంతో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించారు. కానీ కొత్త ప్రభుత్వంలో కొత్త అధికారులు మా ఎల్బీనగర్ నియోజకవర్గం లో కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ గారు మాత్రం స్వయంగా తానే క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటూ నిధులు మంజూరు చేసి పరిష్కరిస్తున్నందుకు ప్రజలు కట్టే టాక్స్ లను దారి మళ్లించకుండా మా ప్రాంత ప్రజలకే నిధులను ఖర్చు చేస్తున్న హేమంత్ కేశవ పాటిల్ ( ఐఏఎస్ )కి మా ఎల్.బి నగర్ కార్పొరేటర్లు తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వ అధికారులు సమస్యలను పరివేక్షిద్దామని ఎన్నిసార్లు క్షేత్రస్థాయిలో సమస్యలను వివరిద్దామని తెలియపరిచిన నిమ్మకనీరెట్టినట్టు తమ ఆఫీసులలో ఏసీలలో దర్జాగా కూర్చుని ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరించేవారు అని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి బడ్జెట్లో నిధులు కొరత ఉండటం వలన కొన్ని పనులు ఆలస్యం కావడం జరిగింది. కావున, డివిజన్ పరిధిలో మిగిలి ఉన్న సమస్యలను అతి తొందరలోనే దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీవాసులు మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సిబ్బంది

- ఉదయం11:30 గంటలకు కూడా కార్యాలయానికి రాని సిబ్బంది
- డైరెక్టర్ సమయానికి వస్తున్న సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకపోవడం కొసమెరుపు
- ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న అధికారులు
- అధికారుల రాకపోకలపై నిరసన వ్యక్తం చేస్తున్న సాంస్కృతిక శాఖ నిరుద్యోగకళాకారులు



**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** విధి నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఉద్యోగులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు ఏమాత్రం సమయపాలన పాటించడం లేదు ఉదయం 11:30 గంటలు కావస్తున్న ఏ ఒక్క అధికారి కూడా ఆఫీసుకు రాకపోవడం విధులు పట్ల ఎంత బాధ్యతగా వ్యవహరి స్తున్న రో తెలుస్తుంది దీంతో ఆఫీస్ మొత్తం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా లేరు దీన్నిబట్టి చూస్తే విధుల నిర్వహణలో సిబ్బందికి చిత్తశుద్ధి ఏమాత్రం ఉందో అర్థమవుతుంది కార్యాలయంలో సంబంధించిన సిబ్బంది ఉదయం 9 గంటల విధులకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో ఉండాలి అయితే బుధవారం మాత్రం ఉదయం 11:30 గంటలు దాటుతున్న ఏ ఒక్క అధికారి కూడా కార్యాలయానికి రాకపోవడం విమర్శలకు దారితీస్తుంది ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇషటారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని సాంస్కృతిక శాఖ కళాకారులు కోరుకుంటున్నారు



# గజలక్ష్మి అమ్మవారి కటాక్షంతో అష్టైశ్వర్యాలు పొందాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** డివిజన్ లిటిల్ స్టార్ స్కూల్స్ గ్రౌండ్ నందు ఒరిస్సా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గజలక్ష్మి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రుద్రా అశోక్, నాయకులు సాంబయ్య, ఇస్మాయిల్, దుర్గారావు, మల్లేష్, రవికాంత్, కార్యక్రమ నిర్వాహక కమిటీ సభ్యులు పంచు, తపన్, గౌతమ్ రాయి, నీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆస్టియోపొరోసిస్ డే సందర్భంగా.. షాలోమ్ ప్రేయర్ చర్చిలో ఎపియన్ సెంటర్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ డా. మినల్ చంద్ర






**ఖైరతాబాద్ ,అక్టోబరు 23 (నవభూమి ప్రతినిధి)–** ఎపియన్ హాస్పిటల్.. ప్రపంచ ఆస్టియోపోరోసిస్ డే సందర్భంగా షాలోమ్ ప్రార్థనా చర్చిలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు. ఎపియన్ హాస్పిటల్.. ప్రపంచ బోలు ఎముకల వ్యాధి దినోత్సవం సందర్భంగా షాలోమ్ ప్రార్థన చర్చిలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం.దయచేసి ఏదైనా ఇతర ఆరోగ్య ప్యాకేజీ ఉచిత క్యాంప్‌లను సంప్రదించండి.మీ నొప్పి సమస్యకు పరిష్కారం ఇక్కడ ప్రారంభమవు తుంది ! మా అనుభవజ్ఞుడైన నొప్పి నిపుణుడు మీ అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తారు. డా. మినల్ చంద్ర క్లౌండర్ కాంటి ఎపియన్ హాస్పిటల్.. ఆస్టియోపొరోసిస్ డే సందర్భంగా.. షాలోమ్ ప్రేయర్ చర్చిలో ఎపియన్ సెంటర్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ 7386610882

# రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి

- దేశవ్యాప్తంగా మెరుగైన భద్రతా చర్యలను తీసుకోవాల్సి వుంది డాక్టర్ కె. సుధీర్ కుమార్ రెడ్డి,చీఫ్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్



**ఖైరతబాద్ , అక్టోబరు 23( నవభూమి ప్రతినిది)–** భారతదేశం అంతటా రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో పాటుగా ప్రజారోగ్య సమస్యగా పరిణమిస్తుంది. ఒక్క 2022లోనే దేశంలో 461,312 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వీరిలో 1,68,491 మరణించారు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ప్రమాదాలు 12%, మరణాలు 9% పెరిగాయి. ఈ ప్రమాదానంతర పరిణామాలు లెక్కలేనన్ని ఉంటాయి. వ్యక్తులు దీర్ఘకాలిక వైకల్యం బారిన పడితే , కుటుంబాలు ఊహించలేని నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. హైదరాబాద్‌లోని ల్యాండ్‌మార్క్ హాస్పిటల్స్ అండ్ సెంచరీ హాస్పిటల్‌లో చీఫ్ ఆర్థోపెడిక్ , జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ కె. సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతిరోజూ ఎమర్జెన్సీ రూమ్‌లలో, ట్రాఫిక్ ప్రమాదాల కారణంగా ప్రాణాంతక గాయాలు, వైకల్యాలు, ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తులను చూస్తుంటాము. రోడ్డు భద్రత అనేది కేవలం ట్రాఫిక్ చట్టాలను అనుసరించడం కంటే చాలా ఎక్కువ. తీవ్రమైన ప్రమాదాల నుండి బయటపడిన వారు కోలుకోవటానికి సుదీర్ఘ కాలం పట్టవచ్చు. బాధితులు మరియు వారి కుటుంబాలపై మానసిక ప్రభావాలు సంవత్సరాల తరబడి కొనసాగుతాయి, ఇది రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను మరింత నొక్కి చెబుతుంది." అని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించటం వల్ల ప్రమాదాల ఫ్రీక్వెన్సీ, తీవ్రత రెండింటినీ గణనీయంగా తగ్గించవచ్చు. సీటు బెల్టులు మరియు హెల్మెట్‌లు ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్‌లను అనుసరించడం, ఏకాగ్రత రహిత డ్రైవింగ్‌ను నివారించడం మరియు రోడ్డుపై ఓపికగా ఉండటం వంటి సాధారణ చర్యలు లెక్కలేనన్ని ప్రాణాలను రక్షించగలవు. రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నివారణ ఆరోగ్య సంరక్షణ కూడా అవసరం. మానవ శరీరానికి ప్రమాదాలు కలిగించే హానిని అర్థం చేసుకోవడం ద్వారా, సురక్షితమైన రహదారి పద్ధతుల అవసరాన్ని మనం మెరుగ్గా తెలియజేయవచ్చు. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి: శివ చిట్ల ఎ o91 9849282502

# ఇంజనీరింగ్ కాలేజ్‌గా మారనున్న మారేడ్పల్లి పాలిటెక్నిక్ కాలేజ్

- ముఖ్యమంత్రితో చర్చించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- కార్యచరణ కోసం ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 23 :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ మాడిపల్లిలో ఉన్న ప్రతిష్టాత్మకంగా పాలిటెక్నిక్ కాలేజ్ త్వరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ గా మారనుంది . కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ఇదే అంశం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో చర్చించి ఆమోదముద్ర వేయించుకున్నారు . దీనికి సంబంధించిన కార్యాచరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశుని కలిసి మెమొరన్నం సమర్పించారు . వచ్చే విద్యా సంవత్సరం నుండి మారేడుపల్లి పాలిటెక్నిక్ కళాశాలను నూతన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు మారుతుంది . ఈ మేరకు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బంజారాల 'గోర్ బోలి' భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి

- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాంబల్ నాయక్
- గోర్ బోలి 8వ షెడ్యూల్లో చేరిస్తే 25 లక్షల బంజారాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి
- చేవెళ్ల డిక్లరేషన్‌లోని ఎస్టీ హామీలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చాలి
- రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలలో కనీసం రెండు వీసీలు బంజారాలకు కేటాయించాలి





**హైదరాబాద్ 23 అక్టోబర్ (నవభూమి ప్రతినిది)–** దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా జనాభా కలిగిన బంజారాలను ఏకతాటిపై నడిపిస్తున్న "గోర్ బోలి" భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరబోనిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా సుమారు 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుందని తద్వారా బంజారాలకు సరైన న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. కనీసం 50 పైగా నియోజకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగిన జనాభాతో బంజారా లు ఉన్నారని ఏ పార్టీ లేదా ప్రభుత్వం బంజారాలను విస్మరిస్తుందో వారికి తప్పక గుణపాఠం నేర్పిస్తామని ముడావత్ రాంబల్ నాయక్ సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేవెళ్ల డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా ఎస్టీల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో లంబాడి కులానికి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల పట్ల వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెండు యూనివర్సిటీలకు బీసీలుగా బంజారా లు ఉండగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 10 యూనివర్సిటీలకు కనీసం ఒక యూనివర్సిటీ కి కూడా బంజారాలకు విసిగా అవకాశం ఇవ్వకపోవడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ముక్తకంఠంతో నిరసన తెలియజేసింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు నాగేశ్వర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వేకు ఒప్పుకోలేదన్న కారణంతో 163 మంది ఏఈవోలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: మాజీ మంత్రి హరీష్ రావు




**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రైవేటు కంపెనీలు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా డిజిటల్ సర్వే చేయిస్తుంటే, తెలంగాణలో ఏఈవోలపై అదనపు భారాన్ని రుద్దుతూ వేధింపులకు గురిచేయడం దుర్మార్గం. రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపుదల లక్ష్యంలో భాగంగా 1500 కొత్త ఏఈవోల పోస్టులను సృష్టించారు. దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణ విజయగాథలో ఏఈవోల పాత్ర ఎంతో ఉంది. అలాంటి వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం శోచనీయం. ఉద్యోగులపై బలవంతంగా భారం వేయడం, మాట వినలేదని సస్పెండ్ చేయడమేనా మీ ప్రజాపాలన. సస్పెండ్ చేసిన 163 ఏఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, డిజిటల్ సర్వే ఏఈవోలకు భారం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం


## నల్లగొండ జిల్లాల్లో బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేయడం హేయం: తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు





**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గం. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్ సహా ఇతర నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులను అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయసేకరణ, ఇంతటి నిర్బంధాల మధ్య చేయడం అప్రజాస్వామికం. ప్రజాపాలన అంటూ నిర్బంధాల పాలన కొనసాగించడం సిగ్గుచేటు. అక్రమంగా అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులను, ప్రజా సంఘాల నేతలను, పర్యావరణవేత్తలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## రాజ్ భవన్‌లో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మను కలిసిన వీసీలు

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు నూతనంగా నియమితులైన వైస్ ఛాన్సలర్లు బుధవారం నాడు హైదరాబాద్ రాజ్ భవన్‌లో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.






### ఇసుక రెవెన్యూ తగ్గడానికి కారణాలను లారీ యజమానులతో

# చర్చించిన టీజీఎండిసి ఎండి సుశీల్ కుమార్

**హైదరాబాద్ 23 అక్టోబర్ (నవభూమి):** ప్రభుత్వ రంగ సంస్థ టీజీఎండిసి అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లలో గతంలో కంటే తక్కువ రెవెన్యూ రావడానికి గల కారణాలను తెలుసుకోవడం కోసం ఇసుక తవ్వకాలలో ఉన్న లోపాలపై చర్చించి ఆ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి రెవెన్యూ పెంచాలనే ఉద్దేశంతో బుధవారం హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో ఉన్న ఇసుక లారీల యజమానుల సంఘాల ప్రతినిధులతో టీజీఎండిసి నూతన ఎండి సుశీల్ కుమార్, ఖైరతాబాద్ టీజీఎండిసి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇసుక లారీల యజమానుల సంఘాల నాయకులు పాల్గొని టీజీఎండిసి అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్న ఇసుక రీచులలో కాంట్రాక్టర్లు లోడింగ్ పేరుతో రూ.3500 ఎక్స్ట్రా బకెట్ల పేరుతో ఒక్కో బకెట్ కు రూ.2 వేల చొప్పున ఒక్కో లారి దగ్గర సుమారుగా రూ.1200 నుండి రూ.15000 వరకు వసూలు చేస్తున్నారని అట్టి డబ్బులు మొత్తం కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తున్నాయని తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ స్థాయిలో గండి పడుతుందని దానిని కట్టడి చేసినట్లయితే ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం చేకూరే అవకాశం ఉందని ఇసుక లారీల యజమానుల సంఘం నాయకులు సుశీల్ కుమార్ కు వివరించారు . తదనంతరం తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందారెడ్డి ఆధ్వర్యంలో లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎండి కు వినతిపత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి, సుర్వి యాదయ్య గౌడ్, ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, ఉప్పల్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు ఒంటేరు మాధవ రెడ్డి, కొత్తపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్రి వెంకన్న, చక్రిపూర్ అసోసియేషన్ అధ్యక్షులు బల్వంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాసుల జంగయ్య గౌడ్, ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఉపాధ్యక్షులు బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి, సంయుక్త కార్యదర్శి శేఖర్ యాదవ్, అసోసియేషన్ నాయకులు గోధుమగడ్డ జంగారెడ్డి, సింగు సంజీవరెడ్డి వంటల గణేష్ యాదవ్ సుర్వి మహేష్ గౌడ్, కాటం వెంకటేష్ యాదవ్, లారీ యజమానుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లి అభివృద్ధిపై ఎంపి ఈటెల వ్యాఖ్యలకు

# కృష్ణారావు సమాధానం చెప్పాలి

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- పదివేల కోట్లు ఏ పనులకు కేటాయించారో లెక్కలు చెప్పాలి
- మల్కాజిగిరిలో చేసిన అభివృద్ధి పనులతోనే రేవంత్ కు సిఎంగా ప్రమోషన్ ఇచ్చారు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కూకట్ పల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది

**కూకట్‌పల్లి, అక్టోబర్ 23, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎంపి ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కృష్ణారావు సమాధానం చెప్పాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ..గత పది ఏళ్లలో కూకట్పల్లి నియోజక వర్గాన్ని, రూ. పదివేల కోట్లతో బంగారు నియోజక వర్గంగా, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దానని స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు కథలు కథలుగా చెబుతుండగా..మరి కూకట్పల్లిలో అభివృద్ధి ఈటెల రాజేందర్ కు కనిపించకపోవడం హాస్యాస్పదమన్నారు. మాట్లాడితే నియోజకవర్గం లో 90 శాతం పనులు పూర్తి చేసామని..బ్రిడ్జిలు, నాళాల మీద కల్వర్టులు, సిమెంట్ రోడ్లు, పార్కులు సుందరీకరణ వంటి ఎన్నో పనులు పూర్తి చేశామని కృష్ణారావు మహా గొప్పగా చెప్పుకుంటాడని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో ఇంత గొప్పగా అభివృద్ధి జరిగితే..ఎంపీ ఈటెల రాజేందర్ మాత్రం కూకట్పల్లిలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఎందుకంటున్నాడని ప్రశ్నించాడు. దీని పై కృష్ణారావు కచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని అన్నారు. తాను తెచ్చిన పదివేల కోట్ల రూపాయలు ఏ పనులకు కేటాయించారు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి



నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులతోనే ఆయనకు తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిగా ప్రమోషన్ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత ఎంపీ ఈటెల రాజేందర్ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని, ఆ సమయంలో మంత్రి ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను ప్రకటించి చేతులెత్తేసిన ప్రజలకు తెలుసు అన్నారు. అవి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేస్తూ వారి మన్ననలు పొందగలుగుతున్నాడని అన్నారు. ప్రస్తుతం కొనసాగే ఎమ్మెల్యే, ఎంపీలు చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నారని..మరి వారి నియోజకవర్గాలలో ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కూకట్పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గంలో వరద ముంపునకు గురవుతున్న అల్లాపూర్ ప్రాంతాన్ని రక్షించేందుకు సుమారు 27 కోట్ల రూపాయలతో సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు నాలాను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కైతలాపూర్ నుండి రెయిన్బో విస్తా వరకు రోడ్డు అభివృద్ధి పనులు, పీజీ కాలేజీ ఏర్పాటు, జేఎన్టీయూ నుండి హైటెక్ సిటీ వరకు స్కై బస్ వంటి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల కేవలం 6 నెలల వ్యవధిలో ఎంపీ ఎలక్షన్లో సుమారు 22 వేల ఓట్లను

కాంగ్రెస్ పార్టీ అధికంగా పెంచుకోగలిగిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల ఆధారాభిమానాలను పొందగలుగుతుందన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుతో మోదీ పాలనకు భారీ మద్దతు

- రాష్ట్ర బిజెపి నాయకులు మురళీధర్ గౌడ్

**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ , మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పోతంశెట్టిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజల చేత బిజెపి సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నరేంద్ర మోదీ యొక్క సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది,స్వచ్ఛందంగా ప్రజలు బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొంటున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు , మెదక్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , మెదక్ పట్టణ బిజెపి అధ్యక్షులు నాయిని ప్రసాద్, కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్ , నర్సాపూర్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ సుదర్శన్ గారు, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో ఎల్లవేళ్లలా ముందుంటా: ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ గంగ, అక్టోబర్ 23 (నవభూమి ప్రతినిధి)** ప్రజాసంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు

## బిజెపి సభ్యత్వ నమోదు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23 (నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పరిధిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి గారు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ నాగరాజు పద్మ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవత స్థిర ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23 (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని దూలపల్లి గ్రామంలో నుతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ పోచమ్మ దేవత స్థిర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,మకాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొన

## మంత్రి కొండా సురేఖపై దాఖలు చేసిన

# పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం

**హైదరాబాద్, అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి**–దీకొండా సురేఖ వ్యాఖ్యలు నాతో పాటు పార్టీకి నష్టం కలిగించాయ– కేటీఆర్ ఆమె మాట్లాడిన కొన్ని మాటలు తీవ్ర ఆవేదన కలిగించాయి. వాటిని చెప్పలేకపోతున్నా. నేను డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానంటూ పబ్లిసిటీ కోసమే దిగజారుడు ఆరోపణలు చేశారు. కేటీఆర్, దాసోజు శ్రవణ్ స్టేట్ మెంట్ రికార్డు చేసిన కోర్టు. మిగతా సాక్షుల వాంగ్మూలాన్ని ఈ నెల 30 న రికార్డ్ చేయనున్న నాంపల్లి కోర్టు. మంత్రి కొండా సురేఖ పై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం ఇచ్చారు. కొండా సురేఖ వ్యాఖ్యలు తనతో పాటు పార్టీకి కూడా తీవ్రంగా నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని కోర్టులో కేటీఆర్ స్టేట్ మెంట్ ఇచ్చారు. తనపై కొండా సురేఖ చేసిన కామెంట్లను చూసి సాక్షులు తనకు ఫోన్ చేశారన్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని వాటిని విని షాక్ గురయ్యానని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులు తనకు 18 ఏళ్లుగా తెలుసని వారు కూడా ఈ వ్యాఖ్యలు విని చాలా బాధపడ్డారని చెప్పారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి అత్యంత దిగజారుడు వ్యాఖ్యలను కొండా సురేఖ చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో తెలిపారు. ఆమె మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా తీవ్ర ఆవేదన కలిగించేలా ఉన్నాయని కోర్టుకు చెప్పారు. నేను డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం పబ్లిసిటీ కోసమే కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు అన్ని చెప్పలేకపోతున్నానని ఫిర్యాదు లో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కేటీఆర్ కోర్టును కోరారు. దాదాపు అరగంట పాటు కోర్టులో కేటీఆర్ తన



వాంగ్మూలాన్ని ఇచ్చారు. కొండా సురేఖ చేసిన కామెంట్ల వీడియోలను ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించారు. కేటీఆర్ తో పాటు సాక్షిగా ఉన్న దాసోజు శ్రవణ్ స్టేట్ మెంట్ ను కూడా కోర్టు నమోదు చేసుకుంది. మిగతా సాక్షుల స్టేట్ మెంట్లను రికార్డ్ ను కోర్టు ఈ నెల 30 కి వాయిదా వేసింది.

గతంలోనూ కేటీఆర్ పై కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అప్పుడు ఎన్నికల సంఘం ఆమె తీరుపై మండిపడింది. అయినప్పటికీ కొండా సురేఖ తీరులో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ అవే ఆరోపణలు చేయటంతో బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ ఆమెకు లీగల్ నోటీసులు ఇచ్చారు. మంత్రి నుంచి ఎలాంటి సమాధానం రాకపోటవంతో కొండా సురేఖ పై పరువు నష్టం దావా కేసును కేటీఆర్ ఫైల్ చేశారు. ఈ నెల 21 నే స్టేట్ మెంట్ రికార్డ్ చేయాల్సి ఉన్నప్పటికీ కేటీఆర్ అభ్యర్థన మేరకు గురువారం వరకు కోర్టు సమయమిచ్చింది. ఇవ్వాళ మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ భవన్ నుంచి కేటీఆర్ సహా ఈ కేసులో సాక్షులుగా ఉన్న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బాల్క సమన్, మాజీ మంత్రి జగదీష్ తో పాటు బీఆర్ఎస్ నేతలు నాంపల్లి కోర్టుకు బయలుదేరారు. కేటీఆర్, దాసోజు శ్రవణ్ ల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకుంది.

# నిజాంపేటలో మౌలిక వసతులు కల్పించాలి: భాజాపా డిమాండ్

■ అక్రమనిర్మాణాలను కూల్చి వేయాలి





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట భాజాపా అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏసిపి జోత్స్న ని ఇంజనీరింగ్ విభాగం ఎస్సి సత్యనారాయణ గారిని కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే కార్పొరేషన్ పాలకమండలి పదవి ముగియనున్న సందర్భంలో ఇక్కడున్న పాలకమండలి ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ప్రస్తుత కమిషనర్ గారు దీర్ఘకాల సెలవు పైన వెళ్లడం వంటి కారణాలతో కార్పొరేషన్ పరిధిలో అనేక సమస్యలు పరిష్కారం లేక పెండింగ్లో ఉన్నాయని,ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలోని రోడ్లు మరియు డ్రైనేజీల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నిజాంపేట మున్సిపల్ ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని పార్కింగ్ సదుపాయం లేకపోవడం ద్వారా వాహనదారులు రోడ్డుపైనే పార్కు చేయడం ద్వారా ట్రాఫిక్ జామ్ తో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రోడ్ ఆక్రమణ వెంటనే తొలగించాలని అలాగే శ్రీరాములకుంట పార్కు పార్కింగ్ స్థలంలో వెలిసిన షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు అలాగే గతంలో రేడియల్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే గారి హామీని నిలబెట్టుకోలేకపోయారని గతంలో పనిచేసిన కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయ సహకారాలతోనే ఇక్కడ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని టౌన్ ప్లానింగ్ ఏసిపి దృష్టికి తీసుకెళ్లగా వారు ఫీల్డ్ విజిట్ చేసి అక్రమ కట్టడాలను వెంటనే తొలగిస్తామని తెలియజేశారు అలాగే వివిధ కాలనీలోని రోడ్లను వెంటనే మరమ్మతులు చేస్తామని నాణ్యత లేకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకుంటామని ఇంజనీరింగ్ విభాగం ఎస్సీ తెలియజేశారనపార్టీలు మరియు ప్రభుత్వాలు మారుతుంటాయని అధికారులు మాత్రం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల పైన దృష్టి పెట్టాలని సమస్యల పరిష్కారానికి స్థానికులంగా స్పందించిన ఇరువురి అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఇప్పటికైనా నిజంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి ఒక ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా పంపించినట్లయితే చాలా వరకు ప్రజా సమస్యలు తీరుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు గారు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంతోష్ గారు, మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు గారితో పాటుగా ఇతర భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కొండోజు నరసింహాచారికి ఆత్మీయ సమ్మేళనం

**కాటారం,అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఓం విశ్వకర్మ టీవీ న్యూస్ ఛానల్ ఎండి విశ్వకర్మ జాతి సేవకుడు కొండోజు నరసింహచారికి విశ్వ బ్రాహ్మణులు ఘన స్వాగతం పలికి,శాలువా తో సన్మానం చేశారు. పేద విశ్వకర్మ ల పట్ల సేవ చేస్తూ,విశ్వకర్మ వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారికి అండగా ఉంటూ,వారి సమస్యలు పరిస్కారం అయ్యేంత వరకు,ఈ కొండోజు మీ వెంటనే వెన్నంటి ఉంటాడని అన్నారు.కొండోజు అభిమానులు కాటారం లో విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసాచారి నివాసంలో కొండోజు కు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానం చేసారు. కొండోజు నరసింహచారి మాట్లాడుతూ విశ్వకర్మ జాతీయులు ఐకమత్యంతో కలిసి కట్టుగా ఉండాలని ఒక్కరికి సమస్య వస్తే అందరూ కలిసి సంఘటితంగా కావాలని అన్నారు.విశ్వకర్మ వృత్తి లేవని మనోధైర్యం కోల్పోయి ఆత్మ హత్యలు



చేసుకోవద్దని ఆయన అన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుక రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసాచారి,మండల అధ్యక్షులు జనార్ధన్ చారి, వంగల దేవేంద్రాచారి, విశ్వనాథుల రమేష్ చారి, ఓదెల చంద్రయ్య, బోనాల వెంకటేష్, పాల్గొన్నారు.

# కలేషా మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ






**కుత్బుల్లాపూర్ అక్రోబర్ 23: (నవభూమి ప్రతినిధి)** విజన్ పద్మా నగర్ ఫేస్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కలేషా మెడికల్ అండ్ జనరల్ స్టోర్" ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు మక్సుద్ అలీ, జానయ్య, సంక్షేమ సంఘం సభ్యులు సత్తి రెడ్డి, సత్యం, దేవేందర్ రెడ్డి, ఖాసీం పీర, బొంబాయి శ్రీను, వేణు, సాంబశివ రావు, చంద్రమౌళి, నర్సింహా రెడ్డి, రమణ రెడ్డి, నజీర్, ఆంజనేయులు, అజయ్, వెంకటేష్, రాజు, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తికి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ

## అంబేద్కర్ విగ్రహం చుట్టు ప్రహరి గోడ నిర్మించ రాదని వినతి



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , అక్టోబర్ 23 :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్యాంక్బండ్ విగ్రహం వద్ద నిర్మిస్తున్న ప్రహరీ గోడ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, ప్రజాప్రతినిధులు గాని దళిత సంఘాలని గాని ఎలాంటి సంప్రదింపులు చేయకుండా అక్కడ నిర్మిస్తున్న ప్రహరీ గోడని వెంటనే ఆపివేయాలని మా దళితుల మనోభావాలను గౌరవించాలని ప్రభుత్వాన్ని మరియు జిహెచ్ఎంసిని వినతి పత్రం రూపంలో కోరడం జరిగింది. వర్గీకర్ణ వ్యతిరేఖ పోరాట యాక్షన్ కమిటీ. మన్నె శ్రీధర్ రావు (ఛైర్మన్). పి బల్వంత్ రావు (కన్వీనర్). టి రాజేష్ (కో-కన్వీనర్). ఎస్ అంజలి (కో-కన్వీనర్). ఎస్ ప్రవీణ్ (కో-కన్వీనర్). జి కళ్యాణ్ (కో-కన్వీనర్). ఎం ఆదర్శ్ (కో-కన్వీనర్). జి కమల్ (కో-కన్వీనర్)లు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణిత శాస్త్రం మానవుని నిత్య జీవనంలో అంతర్లీనమైనది

- జేఎన్టీయూ హెచ్ రెక్టార్ ప్రొఫెసర్ విజయ కుమార్ రెడ్డి
- జే ఎన్ టి యు వర్సిటీలో క్రిప్టోగ్రఫి లో సంఖ్యా సిద్ధాంతం యొక్క అనువర్తనాలు అనే అంశంపై వర్క్ షాపు
- సెర్చి ఇంజన్లు వేగంగా పని చేయడానికి మూలకారణమైనది గణిత శాస్త్రం
- ఆర్టిఫీషియల్ ఇంటిలిజన్స్ మరింత ఉపయోగంలోకి రావడానికి గణిత శాస్త్ర మేథో సంపత్తి అవసరం
- గణితంలో మంచి పట్టు ఉన్న విద్యార్థులు మిగిలిన సబ్జెక్టులలో రాణిస్తారు





**కూకట్ పల్లి, అక్టోబర్ 23, (నవభూమి ప్రతినిధి) :** గణిత శాస్త్రం మానవుని నిత్య జీవనంలో అంతర్లీనమై ఉన్నదని జేఎన్టీయూ హెచ్ రెక్టార్ ప్రొఫెసర్ విజయ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జేఎన్టీయూ హెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్రా దినోత్సవం 2023 వేడుకలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్థిక సహకారంతో బుధవారం క్రిప్టోగ్రఫి లో సంఖ్యా సిద్ధాంతం యొక్క అనువర్తనాలు అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడుతూ..ప్రపంచం వాడుతున్న సెర్చి ఇంజన్లు వేగంగా పని చేయడానికి మూలకారణమైనది గణిత శాస్త్రమని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజన్స్ రాబోయే కాలంలో మరింత ఉపయోగంలోకి రావడానికి గణిత శాస్త్ర మేథో సంపత్తి అవసరమన్నారు. ఈ వర్క్ షాపులో నిపుణులు అందించే విషయాలను నేర్చుకోవాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ గణితంలో మంచి పట్టు ఉన్న విద్యార్థులు మిగిలిన సబ్జెక్టులలో కూడా రాణిస్తారన్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ స్టాటిస్టిక్స్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఐఐటీ ప్రొఫెసర్ సి.ఎస్.శాస్త్రీ, రిసోర్స్ పర్సన్ లుగా ప్రొఫెసర్ సి.గోవర్ధన్ లు సంఖ్యా సిద్ధాంతం వాటి ఉపయోగాలు, అనువర్తనాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర హెడ్ ప్రొఫెసర్ ఎం.ఎన్.రాజశేఖర్, గణిత శాస్త్ర విభాగ ప్రొఫెసర్ లు రవీంద్ర రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ కుమార్, ఎం.ఎ.శ్రీనివాస్, పి.రాజిరెడ్డి, డాక్టర్ బి.శంకర్ గౌడ్, డాక్టర్ పి.మేగరాజు, ధనలక్ష్మీ నాయుడు, ఇంజనీరింగ్, ఎమ్మెస్సీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకటి రెండు రోజుల్లో పొలిటికల్ బాంబులు పేలనున్నాయి

- ప్రధాన నాయకులపైన చర్యలు తప్పవు
- ఆధారాలతో సిద్దమైన ఫైళ్లు
- జాతీయ తెలుగు ఛానెల్ ఇంటర్వ్యూలో
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 23, నవభూమి ప్రతినిధి-** దీపావళి రాకముందే రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు. సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన పాయింట్లలో ఈ చర్యలు ఉంటాయన్నారు. దీనికి సంబంధించి ఫైళ్లు పూర్తి సాక్ష్యాధారాలతో సిద్ధమయ్యాయని మంత్రి పొంగులేటి వివరించారు. సియోల్ నుంచి మరో 2 రోజుల్లో హైదరాబాద్ చేరేసరికల్లా చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కేవలం కక్ష సాధింపులా గాక పూర్తిగా ఆధారాలతో చర్యలు ఉంటాయని, ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదన్నారు. తొందరపడి ఎటువంటి ఆధారాలు లేకుండా వెళ్లబోమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలు ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముఖ్యంగా ఫైలు సాయంతో ముందుకు వెళ్లబోతున్నామని సంచలనాలకు మంత్రి తెరతీశారు.

# పార్టీలో కష్టపడే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుంది

- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత



**కూకట్‌పల్లి, అక్టోబర్ 23 , (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పార్టీలో కష్టపడే నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ గా నియమితులైన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత ని బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గానికి చెందిన నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్ బీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పెంద్రు రమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గంటా శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాల్వ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలు ప్రభుత్వ ఆలోచనలు సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్తే..రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఇంకా నమ్మకం కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు గాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గాని ఏ కష్టం వచ్చినా ఆ సమస్య పరిష్కరించడానికి తాను ముందు వరుసలో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ ,వీణ ,సుజాత, వాణి రోజా, దుర్గా, సరోజ పాల్గొన్నారు.

# హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ




**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు వివేరా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం పోలీస్ స్టేషన్ సిబ్బంది కి ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మెడికల్ క్యాంపు నందు గుండె సంబంధిత పరీక్షలు,రక్త పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి ,



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 23:(నవ భూమి ప్రతినిధి)** నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ లోని దూలపల్లి సాయి నగర్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా ప్రసన్న కుమార్ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, శివ కుమార్ గౌడ్ , తులసి రెడ్డి, 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, రవీందర్, గడ్డం ప్రసాద్, సాయి, డప్పు నరేందర్ , సాయి యాదవ్, నాగరాజు, యాదయ్య, దశరథ్, గోపాల్ లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు భరత్ సింహా రెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సుభాష్ నగర్ లిటిల్ స్టార్ స్కూల్ గ్రౌండ్ వద్ద ఒడిశా సరభోజనినా గజ లక్ష్మి పూజ సందర్భంగా 11వ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.కార్యక్రమంలో పాల్గున్నావారు బీజేపీ నాయకులు దమ్మని యశ్వంత్ ముదిరాజ్, సతీష్ చక్రవర్తి, శ్రవణ్, కుందన్ శర్మ, అజయ్ మరియు ఒడిశా కమిటీ సభ్యులు పంచు, సమీర్, బాపి, బాబులల్,తదితరులు పాల్గున్నారు.





# బిజెపిలో స్వచ్ఛందంగా యువత సభ్యత్వ నమోదు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23: (నవభూమి ప్రతినిధి)** బిజెపి సభ్యత్వ అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా గాజులరామారం డివిజన్లోని షశివ సాయి హిల్స్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేట్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది, కాలనీలోని సభ్యులందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం జరిగింది, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై నమ్మకంతో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారికి సంబంధించిన వారితో కూడా సభ్యత్వం చేయించి ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, కాలనీ ప్రధాన కార్యదర్శి మహేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ గారు, సీనియర్ నాయకులు శ్రీధర్ గారు శ్రీనివాస్ గారు మరియు కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగిం

## క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తున్న

# ఎల్బీనగర్ జోనల్ కమిషనర్: కార్పొరేటర్ కొప్పుల

- నూతన ప్రభుత్వంలో ఎల్బి నగర్ జోనల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటూ నిధులు కేటాయిస్తున్నారు
- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో వివిధ కాలనీలలో జరుగుతున్న సి.సి రోడ్డు మరియు భూగర్భ డ్రైనేజ్ అభివృద్ధి పనులను కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు నిధులు మంజూరుఅయి పనులు జరుగుతున్న వివిధ కాలనీలు పవనగిరి కాలనీ ఫేస్-2 సీసీ రోడ్డు 21.50 లక్షలుతో,ఎల్లారెడ్డి కాలనీ ట్రంక్ లైన్ సి.సి రోడ్డు 38.00 లక్షలుతో,లక్ష్మీ నగర్ కాలనీలో సీ.సీ రోడ్డు 16.00 లక్షలుతో, కోలన్ శివ రెడ్డి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు, ఆగమయ నగర్ కాలనీలో 18.00 లక్షలుతో డ్రైనేజీ పనులను చేస్తున్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంతకు ముందున్న అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం గుప్పెట్లో ఉండి ఎల్.బి నగర్ నియోజకవర్గం ప్రజలు కట్టే టాక్సీలను వేరే ప్రాంతాలకు మళ్లించి సమస్యలను పట్టించుకునే వారు కాదు వ్యక్తులను చూసి తాము చెప్పే విధంగానే నిధులు విడుదల చేస్తూ దురుద్దేశంతో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించారు కానీ కొత్త ప్రభుత్వంలో కొత్త అధికారులు మా ఎల్బీనగర్ నియోజకవర్గం లో కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ మాత్రం స్వయంగా తానే క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటూ నిధులు మంజూరు చేసి పరిష్కరిస్తున్నందుకు ప్రజలు కట్టే టాక్స్ లను దారి మళ్లించకుండా మా ప్రాంత ప్రజలకే నిధులను ఖర్చు చేస్తున్న శ్రీ హేమంత్ కేశవ పాటిల్ (ఐఏఎస్) కి మా ఎల్.బి నగర్ కార్పొరేటర్లు తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు గతంలో ఉన్న ప్రభుత్వ అధికారులు సమస్యలను పరివేక్షిద్దామని ఎన్నిసార్లు క్షేత్రస్థాయిలో సమస్యలను వివరిద్దామని తెలియపరిచిన నిమ్మకనీరెట్టినట్టు తమ ఆఫీసులలో ఏసీలలో దర్జాగా కూర్చుని ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరించేవారు అని అన్నారు అదేవిధంగా జిహెచ్ఎంసి బడ్జెట్లో నిధులు కొరత ఉండటం వలన కొన్ని పనులు ఆలస్యం కావడం జరిగింది. కావున, డివిజన్ పరిధిలో మిగిలి ఉన్న సమస్యలను అతి తొందరలోనే దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్ననాని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీవాసులు మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









# నేడు రిలయన్స్ నిప్పోన్ లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు జాబ్-మేళా

## 30 పోస్టులలో మహిళలకు మాత్రమే అవకాశం

**హైదరాబాద్, అక్టోబర్ 23 , నవభూమి ప్రతినిధి-** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో రిలయన్స్ నిప్పోన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఈ నెల 25న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. కంపెనీలోని 30 లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ, మాస్టర్స్ పూర్తి చేసిన 29 నుండి 45 సంవత్సరాల వయసు గల మహిళలకు మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసింది. మరిన్ని వివరాలకు ఎంప్లాయిమెంట్ అధికారి జోషిని (%ఫ్త్ర.చీశీ%.8340037123) సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్లతో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి సస్పెన్షన్ అంటూ నిబంధనలు విరుద్ధంగా జిల్లా కన్వీనర్ ఇచ్చిన ఉత్తర్వులపై క్రమశిక్షణ సంఘం చైర్మన్ ధర్మారెడ్డి వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23:**(, నవభూమి ప్రతినిధి) బిజెపి పార్టీ సస్పెన్షన్ అంటూ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కన్వీనర్ ఇచ్చిన ఉత్తర్వులపై పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావకి మెమరండం ఇవ్వడం జరిగింది. మేము ఎప్పటికీ కాషాయపార్టీ కార్యకర్తలమే.మమ్మల్ని ఎవరూ దూరం చేయలేర్

# గెలాక్సీ కేఫ్ ఘనంగా ప్రారంభోత్సవం




**ఎల్బీనగర్ నవమి ప్రతినిధి-** ముఖ్యఅతిథి :ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం టీకేఆర్ కమాన్ సమీపంలో గెలాక్సీ కేఫ్ ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగినది ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వంగ మధుసూదన్ రెడ్డి కార్పొరేటర్ చంపపేట్ చల్ల నరసింహ మహేశ్వరం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ యాజమాన్యం వారు మాట్లాడుతూ ప్రశాంత్ సునీల్ మా యొక్క ప్రత్యేకతలు ఇరానీ చాయ్ బేకరీ ఉస్మానియా బిస్కెట్స్ అని తెలియజేశారు





## మంగళవారం కూల్చిన కట్టడాలు ఓకే, మరి మిగతా కట్టడాల సంగతి

# ఏంది సార్లూ.. అని ప్రశ్నిస్తున్న సామాన్య ప్రజలు

- మౌలాలి డివిజన్‌లో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు: పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- మల్కాజిగిరిలో జరుగుతున్న అక్రమ కట్టడాల కోసం రాస్తే రామకోటిని మించిపోతుంది...


ఎట్టకేలకు అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు





**మల్కాజిగిరి నవభూమి అక్టోబర్ 23:** మల్కాజిగిరి లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. నామమాత్రాన మంగళవారం రెండు కట్టడాలపై కొరడా ఝులిపించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంకా లెక్కకు లేనన్ని జరుగుతున్న అక్రమ కట్టడాల సంగతి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటి నిర్మాణం అనుమతితో కమర్షియల్ కట్టడాల నిర్మాణాల కొంతమంది కడుతుంటే, జి ప్లస్ వన్ అనుమతులు తీసుకొని మూడు నాలుగు అంతస్తులు కడుతుంది మరి ఎందరో, మల్కాజిగిరి సర్కిల్ లో లెక్కకులేనన్ని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రోజు దినపత్రికల్లో అక్రమ కట్టడాలపై వస్తున్న కథనాలకు స్పందించి మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా కట్టడాలను కూల్చి చేతులు దులిపేసుకున్నారు. మల్కాజిగిరి లో జరుగుతున్న అక్రమ కట్టడాలు పై కథనాలు రాస్తే రామకోటిని మించిపోతుంది. సర్కిల్లో ఎటు చూసినా అక్రమ కట్టడాలే, కంటికి కనపడేటట్టు ఏదేచ్ఛగా జరుగుతున్న అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో, అధికారుల తీరుపై ప్రజల్లో సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరి సర్కిల్లో మౌలాలి, వినాయక నగర్, మల్కాజిగిరి, గౌతమ్ నగర్, నేరేడ్మెట్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ కట్టడాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఒక నజర్ వేయవలసిందిగా మల్కాజిగిరి పురప్రజలు కోరుతున్నారు.

# లోటస్ లాప్ స్కూల్స్‌లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబర్ 23 , నవభూమి ప్రతినిధి-** దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డి, ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ %ఖశీష్ఠుజూవ్% అధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, %ఱ=ూహీూ% రాష్ట్ర సలహాదారు, తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జాతీయ సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన పెంచడం అత్యవసరం అని గోపాల్ రెడ్డి గారు అన్నారు. "ప్రత్యేకించి చిన్న వయస్సులోనే పిల్లలకు ఈ అంశంపై అవగాహన పెంపొందించడం వల్ల వారు భవిష్యత్తులో ఆరోగ్య పరిరక్షణకు కావాల్సిన జాగ్రత్తలు తీసుకోగలరు. 'నిరోధం మంచి ఔషధం' అన్న మాటను నిజంగా మన జీవితాల్లోనూ పాటించాలి," అని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు క్యాన్సర్ వ్యాధి పై తమ పరిజ్ఞానాన్ని తమ తల్లిదండ్రులు, స్నేహితులు సమాజంలోని ఇతర వ్యక్తులకు చేరవేస్తామని ప్రతిజ్ఞ చేశారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ ఎల్లప్పుడూ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తోందని, విద్యార్థుల మంచి కోసం విస్తృత అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని తెలియజేశారు.















## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

**సర్వే సత్య నారాయణను సన్మానించిన శేరి సతీష్ రెడ్డి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**



**కూకట్‌పల్లి, అక్టోబర్ 23, (నవభూమి ప్రతినిధి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. బుధవారం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సర్వే సత్య నారాయణ ను శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీఎస్పి కూకట్ పల్లి కంటెస్టెడ్ అభ్యర్థి ప్రస్తుత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, చిటకోరు కృష్ణ,రాచమల్ల శేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ జి శేఖర్, రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కల గుంపు పొదలు తొలగింపు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని ఆరెపల్లి గ్రామ శివారు నుండి పోచమ్మ చెట్టు అవతలి వైపు పంచాయతీ రాజ్ రోడ్ కి ఇరువైపులా ఏపుగా పెరిగిన గుంపు పొదలు పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరిగి వచ్చిపోయే వాహనాల ప్రయాణికులకు దారి కనపడక ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ఈ విషయం ఆరెపల్లి గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ భీమారం స్థానిక తహసీల్దార్ ఎమ్. సదానందం ద్రుష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ట్రాక్టర్ సహాయంతో పొదలను తొలగించి రోడ్ గుండా వెళ్లే వాహనాల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా అలాగే ప్రమాదాలకు తావివ్వకుండా చూడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా, ఆరెపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనపర్తి. రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన. సమ్మయ్య ల పర్యవేక్షణలో ఫ్రంట్ బ్లెడ్ ట్రాక్టర్ ద్వారా పిచ్చి మొక్కల పొదలు తొలగించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**కల్వకుర్తి-అక్టోబర్ 23,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ కుసుమ. మాధురి కోరారు.బుధవారం మేడిగ డ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను స్థానిక ఏం.ఈ.ఓ పాండు తో కలిసి ఎంపీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు,మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న బోధన సౌకర్యాలను ఎంపీడిఓ పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేలా వారిని పాఠ్యాంశాల్లోని ప్రశ్న లను అడిగారు.ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్యపుస్తకాలు వివరాలను హెచ్ఎం స్వప్న ని అడిగి తెలుసుకొన్నారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతు,విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.హరితహారంలో మొక్కలు నాటడం,నీటి ఆవశ్యకత,పరిసరాల పరి శుభ్రత తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించి,చైతన్యం నింపాలని కోరారు.

## వివాదంగా మారిన ట్యాంక్ బండ్

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం

- దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రహరీ గోడ కూల్చివేత
- మంగళవారం అర్ధరాత్రి ట్యాంక్ బండ్‌పైన హై టెన్షన్
- కూల్చివేసిన వారిని అరెస్టు చేసిన పోలీసులు
- బుధవారం ట్యాంక్ బండ్‌పైన దళిత సంఘాల ఆందోళన
- దళిత సంఘాలతో చర్చించిన ఏసీపీ సంజయ్ కుమార్
- ప్రహరీ గోడ నిర్మించవద్దని తేల్చి చెప్పిన దళిత సంఘాల నాయకులు

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , అక్టోబర్ 23 :** ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం వివాదంగా మారింది. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆశ్రయిస్తారని వారికి అవకాశం లేకుండా ప్రభుత్వం అడ్డు గోడ క డుతుందని దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేసాయి. మంగళవారం అర్ధరాత్రి ప్రహరీ గోడ పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం కు అడ్డుగా కనిపించకుండా నిర్మిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడను కూల్చివేశారు . విషయం తెలిసిన దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ఆధ్వర్యంలో ని బృందం వినోద్ కుమార్ బృందానికి అండగా నిలిచింది . అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలుపుతున్న సమయంలో విషయం తెలిసిన సైఫాబాద్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిన అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న మాల సంక్షేమ సంఘం నాయకుడు బత్తుల రాంప్రసాద్ , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ ఇతర నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి సంఘీభావ తెలిపారు . అరెస్టు చేసిన వారిని అర్ధరాత్రి విడుదల చేయడంతో తిరిగి ట్యాంక్బండ్ పైకి చేరుకొని ప్రహరి గోడ నిర్మించడాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు. బుధవారం ఉదయం విషయం తెలుసునా దళిత సంఘాల నాయకులు భారీ ఎత్తున ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని ప్రహరీ గోడ నిర్మాణ చర్యను తప్పుబడుతూ ఆందోళనకు దిగారు ఆందోళన అంశాన్ని తెలుసుకున్న సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న వారితోపాటు మున్సిపల్ అధికారులతో చేర్చించారు .అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని తీవ్రంగా వ్యతిరేకించాయి. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంబేద్కర్ విగ్రహాన్ని తరలిస్తామని ప్రయత్నాలు చేస్తే దళిత సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. కొత్తగా ఇప్పుడు ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం షర్టు బ్యూటిఫికేషన్ పేరుతో కొత్త కాగితాలు సృష్టించి దళిత సంఘాలను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన చేశారు. ఇదే అంశాన్ని జిహెచ్ఎంసి అధికారులతో స్పష్టం చేశారు . ప్రహరీ గోడ నిర్మాణం దానికి సంబంధించిన జరిగిన గొడవను చెన్నూరు శాసనసభ్యులు వికివీక్ వెంకటస్వామి ని కలిసి వివరించారు . తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి వారు చర్చలు జరిపారు . కార్యక్రమంలో దాదాపుగా అన్ని దళిత మాల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల వినోద్ ,దళిత బహుజన ఫ్రెంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్, బత్తుల రాంప్రసాద్ తోపాటు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య కో చైర్మన్ లు బేరాబాలకిషన్ (బాలన్న ) బూర్గుల వెంకటేశ్వర్లు. ఎర్రమళ్ళ . రాములు . గుడిమల్ల వినోద్ కుమార్. కాడారం వినయ్ కుమార్. దయానంద్.. మన్నె శ్రీధర్.. బలవంతరావు ఉత్తం సుమన్. రావుల విజయ్ కుమార్. షేక్పేట సత్యనారాయణ, ఆవుల సుధీర్ , కరణం కిషన్ ఇతర మాల సంఘాలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

























# పోలీస్ శిక్షణ కేంద్రంలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్

**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 23:** అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ఉద్దేశమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో సివిల్, ఎఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ బుధవారం నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ఉద్దేశాన్ని సిబ్బందకి వివరించారు. తొలుత ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్‌మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది, ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.










# గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని చీర్యాల లో గల గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహాణను బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా, సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష గదులలో తిరిగి పరీక్షల నిర్వహాణను పరిశీలించారు. ఈ పర్యటనలో కాలేజీ ప్రిన్సిపల్ సూసర్ల ఉదయ కుమార్, ఎగ్జామ్స్ కంట్రోలర్ దేవయ్య, కీసర ఎంఆర్ఓ అశోక్ కుమార్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయ డీలర్లకు దేశీ ధ్రువపత్రాల పంపిణీ

**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ (దేశీ) ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదిక నందు ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలో40 మంది వ్యవసాయ, అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

# చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

■ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**కొత్తగూడెం అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని న్యాయమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్ లొ భాగంగ బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెంలో ఉన్న చిన్న బజార్, పెద్ద బజారులలోని కిరణం షాపు, షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలలో ఆకస్మిక తనికి నిర్వహించారు. తనిఖీలలొ భాగంగ చిన్న బజారులో ఉన్న రాయల్ కిరాణా షాపులొ బాల కార్మికుడిని గుర్తించారు. బాలుడు వివరాలను తెలుసుకొని అతడి తల్లిని పిలిపించి తప్పనిసరిగా బడిలో చేర్పించాలని ఆదేశించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని కిరాణా షాప్ యజమానిని న్యాయమూర్తి హెచ్చరించారు. ఆ బాలుడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించే బాధ్యతను యజమాని మరియు తల్లి తీసుకొని స్కూల్ లొ అడ్మిషన్ చేయించిన వివరాలను తెలియపరచాలని ఆదేశించారు. ఈ తనికిలో భాగంగ కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్

**పాల్వంచ అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని సబ్ స్టేషన్ కు చెందిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏసీబీ డీఎస్పీ రమేష్ బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మండలం లోని కరక వాగు గ్రామానికి చెందిన బాధితులు నూతన ఇంటి నిర్మాణం పనుల్లో దగ్గరలో ఉండే తన బంధువు ఇంటి నుంచి కరెంట్ ను తీసుకొని వాడుకుంటున్న క్రమంలో పాల్వంచకి చెందిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగి నాగరాజు సమాచారం తెలుసుకొని విద్యుత్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా కరెంట్ వాడుకోవడంతో బాధితుడి పై విద్యుత్ శాఖ నియమాల ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించాడు. తన నూతన ఇంటి నిర్మాణానికి



విద్యుత్ సరఫరాకు కరెంట్ మీటర్ కేటాయించాలని బాధితులు కోరినప్పటికీ ముందుగా అక్రమంగా కరెంట్ వాడినందుకు కేసు నమోదు చేస్తామని, లేదంటే తనకు కొంత మొత్తాన్ని ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశాడు. అధిక మొత్తంలో లంచం డిమాండ్ చేయడంతో అంత ఇవ్వలేమని 26 వేల రూపాయలు ఇస్తామని ఒప్పుకున్నారు. విద్యుత్ అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేని, అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు బుధవారం సబ్ స్టేషన్ లో బాధితుల వద్ద 26 వేల రూపాయలు లంచం తీసుకుంటున్న తరుణంలో రెడ్ హ్యాండెడ్ గా విద్యుత్ ఉద్యోగి నాగరాజుని పట్టుకొని, అతని వద్ద నుండి 26 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని, అతనిని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు తాము చేయాల్సిన పనికి డబ్బులు డిమాండ్ చేసినట్లయితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించాలని డి ఎస్ పి రమేష్ కోరారు.